

నిజామాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీరడి భాగ్యకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

## కాంగ్రెస్‌కు షాక్

- పార్టీకి గుడ్‌బై చెప్పిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు
- మంత్రి వేముల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నీరడి భాగ్య

వేల్పూర్, నవంబర్ 6 : నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు నీరడి భాగ్య బీఆర్ఎస్‌లో చేరారు. ఆమెకు మంత్రి ప్రశాంత్‌రెడ్డి వేల్పూర్‌లో గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వేల్పూర్ జడ్పీటీసీ, ఎంపీపీగా పనిచేసిన ఆమెకు బాల్కొండ నియోజకవర్గంలో గట్టి పట్టుంది. డైనమిక్ లీడర్‌గా పేరున్న భాగ్య పార్టీకి గుడ్‌బై చెప్పడంతో కాంగ్రెస్‌కు భారీ నష్టమేనని రాజకీయ విశ్లేషకులు పేర్కొన్నారు.



మామిడిపల్లి గ్రామ యువకులకు గులాబీ కండువాలు కప్పుతున్న ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న 33వ డివిజన్ మహిళలు

# బీఆర్ఎస్‌లో చేరికల జోష్

- అభివృద్ధి, సంక్షేమం వైపే జనం.. ■ గులాబీ పార్టీకి పెరుగుతున్న బలం
- ఇతర పార్టీల నుంచి వందల సంఖ్యలో బీఆర్ఎస్‌లోకి చేరికలు

పిట్లం/ఆర్మూర్/ఖలీల్‌వాడి/బాన్సువాడ/మోపాల్ (ఖలీల్‌వాడి), నవంబర్ 6: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అన్ని వర్గాలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లోకి వస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు వందల సంఖ్యలో సోమవారం గులాబీ పార్టీలో చేరారు.



గూపన్‌పల్లి వాసులకు గులాబీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి

పిట్లం మండలం బండపల్లి, బొల్లక్‌పల్లి గ్రామాలకు చెందిన 50 మంది జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన షిండే.. కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

ఆర్మూర్ పట్టణ పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన 30మంది యువకులు, షాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ యూత్ నాయకులు, ఇస్సాపల్లి గ్రామ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే అంకాపూర్‌లోని తన నివాసం వద్ద గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మామిడిపల్లి మాజీ సర్పంచ్ రవిగౌడ్, బీఆర్ఎస్ నాయకులు మల్యాల నర్సారెడ్డి, శ్రీకాంత్‌చారి పాల్గొన్నారు.

నిజామాబాద్ నగరంలోని 33వ డివిజన్‌కు చెందిన 200 మంది మహిళలు ఎమ్మెల్యే బిగాల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. నగర మేయర్ నీతూకిరణ్, అంబదాస్, నవీద్ ఇక్బాల్, అబ్దుల్ ఖుద్దూస్, అక్బర్ హుస్సేన్, బబ్లూ, సగ్గి విజయ్ పాల్గొన్నారు.

బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట్ గ్రామానికి చెందిన 20 మందికిపైగా కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి వచ్చారు. బాన్సువాడ పట్టణంలోని స్పీకర్ ఇంటి వద్ద కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భాస్కర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ నారాయణరెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, రాజిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, సాయిలు, రమేశ్ పాల్గొన్నారు.

నిజామాబాద్ నగర పరిధిలోని గూపన్‌పల్లి కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బాజిరెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



బండపల్లి గ్రామస్తులను బీఆర్ఎస్‌లో కి ఆహ్వానిస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే షిండే



డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతన్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

# కొండంత మద్దతు

- బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తామని కుల సంఘాలు, యూనియన్ల తీర్మానం

కోటగిరి/బాన్సువాడ/మోర్తాడ్/పిట్లం, నవంబర్ 6: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉంటామని స్పష్టం చేస్తున్నారు. ఈ మేరకు ఆయా నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారు. భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వివిధ కుల సంఘాలు, యూనియన్ల సభ్యులు అంటున్నారు. కోటగిరి మండలం జల్లాపల్లి ఫారం గ్రామంలో అల్ ఖైరా సొసైటీకి చెందిన 150 మంది ముస్లిం మైనారిటీ సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతు తెలిపారు. ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేసి స్పీకర్‌కు సోమవారం అందజేశారు. నస్రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామానికి చెందిన 70 మంది పద్మశాలీ సంఘ సభ్యులు స్పీకర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బీఆర్ఎస్‌కే ఓటేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేసిన పత్రాన్ని పోచారం శ్రీనివాసరెడ్డికి అందజేశారు.



జల్లాపల్లిఫారంలో ఏకగ్రీవ తీర్మానం చేసిన పత్రాన్ని స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి అందజేస్తున్న అల్ ఖైరా సొసైటీ సభ్యులు



గౌరారం గ్రామంలో ఎమ్మెల్యే షిండేకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న దళిత కుటుంబాలు



వడ్యాట్‌లో మంత్రి వేములకు మద్దతుగా తీర్మానపత్రాన్ని బీఆర్ఎస్ నాయకులకు అందజేస్తున్న మాదిగసంఘ సభ్యులు

**మంత్రి వేములకు 30 కుటుంబాల మద్దతు..**

మోర్తాడ్ మండలం వడ్యాట్‌లో మాదిగ సంఘానికి చెందిన 30 కుటుంబాలు మంత్రి ప్రశాంత్‌రెడ్డికే ఓటేస్తామని తీర్మానం చేసి స్థానిక బీఆర్ఎస్ నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గంధం మహిపాల్, వెల్మ రవీందర్, మహేశ్, నర్సాగౌడ్ పాల్గొన్నారు.

**షిండే వెంట 52 దళిత కుటుంబాలు..**

పిట్లం మండలం గౌరారం గ్రామానికి చెందిన 52 దళిత కుటుంబాలు జుక్కల్ ఎమ్మెల్యే షిండేకు మద్దతు తెలిపాయి. ఈ మేరకు ఆయనను తమ కాలనీకి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎల్లయ్య, మహేందర్, సర్పంచ్ అనసూయా శంకర్, నాయకులు వెంకట్‌రాంరెడ్డి, రజినీకాంత్‌రెడ్డి, హన్మంత్‌రావు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★I, BUTHIPURAM RAJAGANGU W/o. BHOOTHPURAM ASHOK R/o. H.No.3-40, Morthad Vill & Mdl, Nizamabad Dist. T.S. is hereby Declare that change My Surname as "BHOOTHPURAM RAJA GANGU"
NTZ-318474

**CHANGE OF NAME**

★I, BUTHIPURAM MALLAIAH S/o. BHOOTHPURAM CHINNA VENKANNA R/o. H.No.3-40, Morthad Vill & Mdl, Nizamabad Dist. T.S. is hereby Declare that change My Surname as "BHOOTHPURAM MALLAIAH"
NTZ-318475

**CHANGE OF NAME**

★I, BUTHIPURAM AGANGAVVA W/o. BHOOTHPURAM MALLAIAH R/o. H.No.3-40, Morthad Vill & Mdl, Nizamabad Dist. T.S. is hereby Declare that change My Name & Surname as "BHOOTHPURAM GANGU"
NTZ-318476

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

**CHANGE OF NAME**

★I, BUTHIPURAM ASHOK S/O. BUTHIPURAM MALLAIAH R/o. H.No. 3-40, Morthad Vill & Mdl, Nizamabad Dist. T.S. is hereby Declare that change My Surname as BHOOTHPURAM ASHOK as per my Documents Holding Passport No. F5925663 Date of Issue 28-12-2005, Date of Expiry 27-12-2015 Place of Issue Hyderabad.
NTZ-318473

**CHANGE OF NAME**

I, **PONNALA PRAVALIKA**, H.No. 3-81/2, Ramannapet, (M) Velpoor, (D) Nizamabad. Changed my surname /Name As **GADDAM AKSHARA W/o.GADDAM SRIKANTH**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.